క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే కాటసాని రోడ్ షో

సంజామల: మండల పరిధిలోని ముదిగేడు, ఆకుమల్ల, ఆల్వకొండ, రెడ్డిపల్లెలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రోడ్‌షో నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్‌షోను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రేపు కోవెలకుంట్లలో..

కోవెలకుంట్ల: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోవెలకుంట్ల మండలంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి తెలిపారు. భీమునిపాడు, జోళదరాశి, కలుగొట్లలో ఎన్నికల ప్రచారం, రోడ్‌షో కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



మాట్లాడుతున్న సీఐ జయచంద్ర

సంజామల: ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కోవెలకుంట్ల సీఐ జయచంద్ర హెచ్చరించారు. ఆదివారం ఆల్వకొండ, గిద్దలూరు, ఆర్.లింగందిన్నె గ్రామాలలో కేంద్ర బలగాలతో కలిసి సంజామల ఎస్‌ఐ రమేష్ రెడ్డి, బీఎస్ఎఫ్ ఎస్ఐ కృష్ణ కుమార్ సింగ్, సీఐ జయచంద్ర కావాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రశాంత వాతవరణంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహించడమే లక్ష్యంగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తునామన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ట

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని బెలుంలో జీర్ణోద్ధరణ చేసిన మారెమ్మ, సత్యమ్మ ఆలయాల్లో వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. మూడు రోజుల పాటు వేదపండితుల ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాస్త్రోక్తంగా ఆదివారం విగ్రహాల ప్రతిష్ఠ నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

బత్తులూరుపాడులో....

బనగానపల్లె రూరల్ : మండలంలోని బత్తులూరుపాడులో గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ గ్రామ పెద్దలు, రైతులు,ప్రజల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి రవి కుమార్‌రెడ్డి, యాతం శంకర్‌రెడ్డి, అంబటిశకర్‌రెడ్డి, కె నాగేశ్వరరెడ్డి, చౌడేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగపల్లెలో ఉచిత వైద్య శిబిరం

సంజామల: మండల పరిధిలోని మంగపల్లె గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పెద్దిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నంద్యాల గురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ అధినేత డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు వైద్య శిబిరంలో గుండె, బీపీ, షుగర్, కంటి, ఊపిరితిత్తులు తదితర వ్యాధులకు డాక్టర్లు వైద్య పరీక్షలకు నిర్వహించి అవసరం మేరకు ఉచితం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గురురాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్స్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి,పెద్దిరెడ్డి, షెక్షావల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి



ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మహిళా కౌన్సిలర్లు

డోన్: ఎన్నికల్లో ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ మున్సిపల్ కౌన్సిలర్లు కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గలకు మేలు జరిగిందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. మహిళలకు 50 శాతం నామినేటెడ్ పదవులు.. వారి ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేశారన్నారు. మిట్టా ఉమామహేశ్వరి, బోయ సుమలత, కళావతి, శివలక్ష్మి, సుకన్య, కురుకుందు పద్మావతి, మేకల విమల, మీనాక్షి, రమాదేవి పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి

డోన్ రూరల్: మండల పరిధిలోని నక్కలవాగుపల్లి, కొత్తకోట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రాజ్‌కుమార్‌యాదవ్, పార్టీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సర్పంచ్ చంద్రన్న, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, నాయకులు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆర్థిక మంత్రి బుగ్గనకు హారతి పడుతున్న మహిళ



బుగ్గనకు ఓ వృద్ధుడి ఆత్మీయ వందనం

మంత్రి బుగ్గనకు బ్రహ్మరథం

- ఆరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేసిన ఆర్థిక మంత్రి
- గ్రామగ్రామాన జనం నీరాజనం
- బాణాసంచా పేల్చుతూ, పూల వర్షం కురిపిస్తూ జైకొట్టిన యువత
- హారతులుపట్టి, తిలకందిద్ది స్వాగతించిన మహిళలు



రాచర్లలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్యాపిలి: మండలంలో ఆదివారం ఆర్థిక మంత్రి చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాచర్ల, బోయించెర్వుపల్లి, లక్ష్మితండా, హుసేనాపురం, కొమ్మెమర్రి, వెంగళాంపల్లి తదితర గ్రామాలలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలకు మంత్రి చేరుకోగానే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. జై జగన్... జైజై బుగ్గన నినాదాలు హోరెత్తాయి. ఆయా గ్రామాల్లో మంత్రిని గజమాలలతో సత్కరించారు. మహిళలు మంత్రికి హారతిచ్చి తిలకందిద్ది స్వాగతించారు. ప్రజలకు అభివాదం చేస్తూ బుగ్గన ముందుకు సాగారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించగా ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి మంత్రి వివరిస్తున్నప్పుడు మహిళల చప్పట్లు కొడుతూ సంతోషం వ్యక్తం చేశారు. గతంలోఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు నెరవేర్చారా? అని మంత్రి ప్రశ్నించినప్పుడు మహిళలంతా ముక్తకంఠంతో లేదు..లేదు అని సమాధానం ఇచ్చారు. వైఎస్సార్‌సీపీలో అన్ని పథకాలు నాయకుల సిఫారసు లేకుండా, లంచం ఇవ్వకుండానే అందుతున్నాయా? లేదా అని మంత్రి అడుగగా అవును అంటూ సమాధానం ఇచ్చారు మహిళలు. వెంగళాంపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మద్దయ్య కుమార్తె మధుకీర్తన మైకు తీసుకుని మాట్లాడిన తీరు ఆకట్టుకున్నాయి. మా చెరువుకు నీరు వచ్చిందని చిన్నారి చెప్పగా యువకులు ఈలలు వేస్తూ ప్రోత్సహించారు.

టీడీపీ నాయకులను నిలదీయండి...

2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చని టీడీపీ నాయకులు మళ్లీ మోసపూరిత హామీలతో మీ ముందుకు వస్తున్నారని మంత్రి బుగ్గన గుర్తు చేశారు. గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని టీడీపీ నాయకులను నిలదీయాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. అంకితభావంతో డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని, ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. తనతో పాటు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఆశియాబి, కొత్తూరు రాముడు, దస్తగిరమ్మ, మహేశ్వర్ రెడ్డి, రంగస్వామి, న్యాయవాది నాగభూషణ్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరి శ్యాం రెడ్డి, నాయకులు దివాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కంబగిరి స్వామి, రామకృష్ణ, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్, నబిరసూల్, వెంకటరాముడు, గాజుల రమేశ్‌బాబు, బండి భూపాల్, శ్రీనివాసులు, బాలస్వామి, సూర్యనారాయణరెడ్డి, రాంబాబు, సుబ్బరాయుడు, వీరనారాయణ, బన్నుల గిరి, ఇబ్రహీం, ధనుంజయ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన కొత్తబురుజు టీడీపీ నాయకులు

డోన్ రూరల్ : మండల పరిధిలోని కొత్తబురుజు గ్రామానికి చెందిన పది టీడీపీ కుటుంబాలు సింగిల్‌విండో చైర్మన్ తిరునాంపల్లి తిరుమల్‌రెడ్డి, రంగనాథరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎరుకలి శ్రీనివాసులు, వనిపెంట పెద్దోబులేష్, మాదిగ తిమ్మయ్య, పిన్నెపల్లి సురేష్, నలబండ తిమ్మయ్య, మాదిగ మునిచంద్ర, హరిజన చిన్న ఓబులేష్, ఎరుకలి నడిపి ఓబులేష్, తురుక సుకూర్ తదితరులకు మంత్రి బుగ్గన వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన కొత్తబురుజు టీడీపీ నాయకులతో మంత్రి

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన 20 కుటుంబాలు

డోన్ : పట్టణంలోని ఇందిరానగర్, అక్షర స్కూల్ ప్రాంతానికి చెందిన 20 కుటుంబాలు కౌన్సిలర్ ఆర్ట్ రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దమద్దయ్య, చిన్నమద్దయ్య ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఉప్పరి సావిత్రి, బాల మద్దయ్య, మధు, రవి, ఈశ్వరయ్య, మాదేవి, రాజేశ్వరి, వెంకట్రాముడు, రాము, రాజేష్, రంగస్వామి, రాధమ్మ, లక్ష్మీదేవి, అనిల్‌రెడ్డి, కళావతి, మధు శ్రీ, గాయత్రి, రవి, ఉమాదేవి ఉన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన 30 కుటుంబాలు



వైఎస్సార్‌సీపీలో చేరిన సిమెంట్ నగర్ ముస్లిం మైనార్టీలు

బేతంచెర్ల: మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో టీడీపీకి చెందిన 30 మైనార్టీ కుటుంబాలు ఆ పార్టీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజా హుసేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, ముస్తఫా పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని పూజలు

కోవెలకుంట్ల: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి రావాలని కోరుతూ కోవెలకుంట్ల మండలం రేవనూరుకు చెందిన ఆ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి సురేంద్రారెడ్డి ఆదివారం పూజలు నిర్వహించారు. పాణ్యం మండలం కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయానికి కుటుంబ సమేతంగా వెళ్లి స్వామివారికి అభిషేకం తదితర పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించాలని, బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలువాలని పూజలు చేశామన్నారు.



సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న మల్లు సురేంద్రారెడ్డి

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, సాధన రెడ్డి, శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

అవుకు: అవుకు పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి తల్లి ముడియాల వెంకటలక్ష్మమ్మ (80) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, నాయకుడు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కాటసానితోపాటు చల్లా కుటుంబ సభ్యులు జయచంద్రారెడ్డిని పరామర్శించి ఓదార్చారు.



ముడియాల వెంకటలక్ష్మమ్మ మృతికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సత్తా చాటిన వైఎస్సార్ జిల్లా వృషభాలు

బేతంచెర్ల : పట్టణంలోని చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్థానిక శేషారెడ్డి హైస్కూల్ మైదానంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి పాలపండ్లు, ఆరు పండ్లలోపు వృషభరాజముల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాయి. వైఎస్సార్ జిల్లా, దువ్వూరు మండలం వృషభాలు సత్తాచాటి ప్రథమ స్థానం కైవసం చేసుకోగా కర్నూలు జిల్లా , ఓర్వకల్లు మండలానికి చెందిన వృషభాలు ద్వితీయస్థానంలో నిలిచాయి. అదేవిధంగా ఆత్మకూరు మండలం వృషభాలు మూడవ, సత్యసాయి జిల్లా వృషభాలు నాల్గవ, కర్నూలు జిల్లా, రుద్రవరం వృషభాలు ఐదవ స్థానం కైవసం చేసుకున్నాయి. దాతల సహకారంతో విజేత వృషభాల యాజమానులకు వరుసగా రూ. 50 వేలు, రూ. 40 వేలు, రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ.10 వేలు చొప్పున నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నిర్వహకులు బుగ్గన శ్రీధర్‌రెడ్డి, రమణారెడ్డి, రైతు సంఘం నాయకులు తిమ్మారెడ్డి, నాగభూషణం రెడ్డి, రామ్ మోహన్‌రెడ్డి, రఘురామిరెడ్డి, అన్నారావు,వీరభద్రారెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు, పట్టణ రైతు సంఘం సభ్యులు

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

బనగానపల్లె రూరల్ : విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కస్బా పాఠశాల హెచ్ఎం సుంకన్న తెలిపారు. ఆదివారం పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు సత్యప్రకాష్‌తో కలిసి సమ్మర్ క్యాంపు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుంకన్న మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించారు.

చల్లా కుటుంబంపై ప్రజల అభిమానం ఎప్పటికీ తగ్గదు



చల్లా విక్రాంత్ రెడ్డి

అవుకు: దివంగత నేత చల్లా రామకృష్ణారెడ్డి కుటుంబంపై కొండమీది గ్రామాల ప్రజల అభిమానం ఎప్పటికీ తగ్గదని వైఎస్సార్‌సీపీ నాయకుడు చల్లా విక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ కొండమీది గ్రామాలైన ఉప్పలపాడు, జూనూతల, కొండమనాయునిపల్లె గ్రామాల ప్రజలు అభిమానంతో చల్లా కుటుంబం వెనుక స్వచ్ఛందంగా నిలబడ్డారన్నారు. అయితే టీడీపీ నాయకులు బానిసత్వంగా చిత్రీకరించడం మంచి పద్ధతి కాదని తెలిపారు. 2014 ఎన్నికల్లో దివంగతనేత చల్లా రామకృష్ణారెడ్డి పంచన చేరిన విషయం టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మరచిపోయినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి



రహిమానుపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని.. మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కనుమకింది కొట్టాల, రహిమానుపురం, నాగమళ్లకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు బి.ప్రమీలమ్మ, పార్వతమ్మ పాల్గొన్నారు. పాపసాని కొట్టాల గ్రామంలో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా మహిళలు నృత్యాలతో సందడి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల- జమ్మలమడుగు ఆర్అండ్‌బీ రహదారిలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు.. వైఎస్సార్ జిల్లా ఉల్వపల్లె గ్రామానికి చెందిన రవికుమార్‌రెడ్డి, కోవెలకుంట్లకు చెందిన షరీఫ్ వేర్వేరు బైక్‌లపై జమ్మలమడుగు నుంచి బయలుదేరారు. మండలంలోని గుళ్లదూర్తి సమీపంలో చింతచెట్టు రోడ్డుకు అడ్డంగా పడి ఉండటాన్ని గమనించిన షరీఫ్ బైక్‌ను నిలిపాడు. గమనించని రవికుమార్‌రెడ్డి వెనుకవైపు నుంచి ఆగి ఉన్న బైక్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. అటుగా వెళ్తున్న ప్రయాణికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. రవికుమార్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతోమెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 50 టీడీపీ కుటుంబాలు

బనగానపల్లె : వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, అభిమానులు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన 25 టీడీపీ కుటుంబాలు, కోవెలకుంట్ల మండలం గుంజలపాడు గ్రామానికి చెందిన 25 టీడీపీ కుటుంబాలు ఆదివారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయా గ్రామాలకు చెందిన మధు, మద్దిలేటి, రఘురామ్, హరిష్, శ్రీకాంత్, వెంకటరమణ వెంకటేశ్వర్లు, శివగంగ, సూరి, బాలదస్తగిరి, సుధాకర్, రాముడు, మధు, రాజు,మహేష్, రాజశేఖర్, నరసింహ, మనోహర్, పుల్లయ్య, ఓబులపతి, రాముడు కరీముల్లా, ఎస్‌రాముడు, చంద్రయ్య, రంగడు, చిన్నరంగన్న, పెద్ద రంగన్న, చిన్న ఓబన్న, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, నడిపెన్న పుల్లయ్య, రాముడు, చంద్రయ్య, రవి, నరసింహులు, ఓబులేసు, రంగన్న ప్రసాద్, రవి, శ్రీను, చిన్నరాముడు, రమేష్ రంగన్న తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. తనతోపాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని సూచించారు. కార్యక్రమం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్‌జాహెద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాటసాని రామకృష్ణారెడ్డి, కాటసాని నాగిరెడ్డి, కానాల రామసుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన 15 కుటుంబాలు

బనగానపల్లె రూరల్ : మండల పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన 15 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సక్షమంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. సామేలు, సుగుణమ్మ, దేవశిఖుడు, దేవమ్మ, అనుకు, ప్రియాంక,యల్లయ్య, దివాకర్,యాకోబు ప్రభాకర్, ప్రసన్న, మేరమ్మ, దూది చిన్నమద్దిలేటి తదితరులకు ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్ సీపీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రామతీర్థం గ్రామ సర్పంచ్ సురేష్‌నాయుడు, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు సూలంరామూర్తి, ఇమాంఖాసీం, తిమ్మరాజు, తుపాలకు రాముడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన పెయింటర్లు



వైఎస్సార్‌సీపీలో చేరిన పెయింటర్లతో కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణానికి చెందిన 15 మంది టీడీపీకి చెందిన పెయింటర్స్ కుటుంబాలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు ఓబులరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆదివారం ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో షేక్‌వలిబాషా, దేవరకొండ రాముడు, మంగలి రఘునాథ్, రోహిత్, బాబయ్య, సుబ్బరాయుడు, జహంగీర్‌బాషా, చంద్రశేఖర్ ప్రదీప్, అబ్బాస్, రహమతుల్లా తదితరులకు కాటసాని ఓబులరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువావేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అబ్దుల్ ఫైజ్, నాయకులు సునార్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించండి



ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కోరారు. ఆదివారం సాయంత్రం తుమ్మలపెంటలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాద రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్‌రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఐదేళ్ల సీఎం వైఎస్ జగన్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మే13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, గ్రామ నాయకులు తోట మల్లేశ్వరరెడ్డి, యాతం పెద్దిరెడ్డి, వెంకటలక్ష్మిరెడ్డి, తోట శివలింగారెడ్డి, సుబ్బయ్య, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

బనగానపల్లె : మండలంలోని చెరువుపల్లె గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు మేధాశ్రీరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో బనగానపల్లె నియోజకర్గంలో జరిగిన అభివృద్ధి,పేదలకు చేకూరిన లబ్ధిని వారు ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీవేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ హుస్సేన్‌బీ, ఎంపీటీసీ లక్ష్మీనారాయణమ్మ, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పుల్లయ్య, నాగయ్య, బాషా, రామసుబ్బయ్యగౌడ్, సూర్యనారాయణరెడ్డి, మిద్దె భూపాల్, ఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న కాటసాని జయమ్మ, కాటసాని మేధాశ్రీరెడ్డి

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

కోవెలకుంట్ల: నవరత్న పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోవెలకుంట్ల పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు అక్బర్‌బాషా, నౌషాద్ కోరారు. ఆదివారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని 1వ వార్డులో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి గడిచిన ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు అంజాద్, నూర్‌బాషా, అత్తార్ మహబూబ్‌బాషా, జహంగీర్, రజాక్, ఆఫ్రిద్, మునీర్, కలీల్ తదిరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దిల్కాబాషా

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి

సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటమి తథ్యమని మండల కో ఆప్షన్‌మెంబర్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి దిల్కాబాషా అన్నారు. ఆదివారం కోవెలకుంట్ల పట్టణంలోని పెద్దబార్ ఇమాంబావిడి, జమ్మలమడుగు చౌరస్తా, చాకలివీధి, మెయిన్‌రోడ్, నాగులకట్ట వీధి తదితర కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల, అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ సంఘం నాయకులు రియాజ్, కరిముల్లా, రహంతుల్లా, మస్తాన్, రహీంబాష, టైలర్ల సంఘం నాయకులు ఉసేని, మధుసూదన్‌రెడ్డి, బ్రహ్మం, ఈశ్వరయ్య, బాషా, రాముడు, రామయ్య, విష్ణు, సజ్జాద్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

కోవెలకుంట్ల: పట్టణంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత పాండురంగ విఠలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణపై ఆలయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 17 నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. 11 రోజులపాటు జరిగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కానాల రవీంద్రనాథరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.